క్లుప్తంగా

వ్యవసాయ ప్రణాళికపై సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ అల్తాఫ్‌అలీఖాన్

లేపాక్షి: స్థానిక వ్యవసాయ కార్యాలయంలో హిందూపురం వ్యవసాయ సహాయ సంచాలకులు అల్తాఫ్‌అలీఖాన్ ఆధ్వర్యంలో గురువారం ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ ప్రణాళికపై రైతులతో సమావేశం నిర్వహించారు. రాగి కొనుగోలు, మొక్కజొన్నలో ఎరువుల యాజమాన్యం, కత్తెర పురుగు నివారణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. కంది పంటకు కనీస మద్దతు ధర రూ.7,550 ఉన్నందున పంట సాగు చేసుకోవాలని సూచించారు. అన్నదాత సుఖీభవ పథకానికి ఈనెల 25లోపు తప్పని సరిగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఓ శ్రీలత, ప్రాథమిక సహకార కేంద్రం సీఈఓ కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

అమరాపురంలో ఇంటింటి సర్వే



అమరాపురంలో సర్వే నిర్వహిస్తున్న ఎంఈఓ తదితరులు

అమరాపురం: మండల కేంద్రంలో గురువారం విభిన్న ప్రతిభావంతులను గుర్తించేందుకు ఎంఈఓ రాఘువయ్య ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా దిగువ గొల్లహట్టిలో విభిన్న ప్రతిభావంతుడిని గుర్తించి వారి తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు. అలాగే ఇందిరమ్మ కాలనీ, మెయిన్ బజార్ తదితర ప్రాంతాల్లో పర్యటించి విభిన్న ప్రతిభావంతులను గుర్తించి వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయులు వన్నూరస్వామి, కుసుమ, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి బిల్లులు చెల్లించాలి



కూలీ బిల్లులు చెల్లించాలని స్లిప్పులు చూపుతున్న కూలీలు

రొద్దం: పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల బిల్లులు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని గ్రామంలో ఆర్ లోచెర్ల, బూచెర్ల, రాచూరు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పరిశీలించారు. కూలీల సమస్యలపై వారితో అడిగి తెలుసుకున్నారు. పెద్దన్న మాట్లాడుతూ కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలన్నారు.

విధులు సక్రమంగా నిర్వహించండి



బేవనహళ్లి పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ ఫిరోజ్‌బేగం

హిందూపురం: ఆరోగ్య కేంద్రాల్లో రోజు డాక్టర్లు, వైద్య సిబ్బంది ఎవరైనా విధులపై ఎక్కడికి వెళ్లినా ప్రోగ్రామ్‌ను ఆన్‌లైన్‌లో తప్పకుండా నమోదు చేయాలని, లేకపోతే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఫిరోజ్ బేగం హెచ్చరించారు. హిందూపురం మండలంలోని బేవనహళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆమె తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రికార్డులను తనిఖీ చేశారు. లేబర్ రూమ్, వ్యాక్సినేషన్, ఫార్మసీ గదులను పరిశీలించారు. వైద్య సేవలను ప్రజలకు సక్రమంగా అందించాలన్నారు. ఎవరైనా విధులు సక్రమంగా నిర్వహించకపోయినా, హాజరు వేసి బయటకు వెళ్లినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్



రౌడీషీటర్లకు హెచ్చరికలు చేస్తున్న డీఎస్పీ హేమంత్‌కుమార్

ధర్మవరం రూరల్: మండలంలోని పలువురు రౌడీషీటర్లకు గురువారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ హేమంత్‌కుమార్ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలలో గొడవలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రూరల్ ఎస్‌ఐ శ్రీనివాసులు, సిబ్బంది వున్నారు.

హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లో హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం ఉదయం నుంచే ఆయా ఆలయాల్లో స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. సాయంత్రం స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవాలను నిర్వహించారు.



భక్తులతో కిటకిటలాడుతున్న సూగూరు ఆంజనేయస్వామి ఆలయం



సోమందేపల్లి: ర్యాలీలో పాల్గొన్న భక్తులు



మడకశిర మండలం చందకచెర్లులో రథోత్సవం



హిందూపురం: అలంకరణలో సుగూరు ఆంజనేయస్వామి

జై భజరంగ భళీ

- అన్ని ప్రాంతాల్లో ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు
- పలుచోట్ల భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవాలు
- 'పురం'లో ఆకట్టుకున్న శోభయాత్ర

హిందూపురం: సూగురు ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం హనుమజ్జయంతిని ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున మూలవిరాట్ ఆంజనేయస్వామి పంచామృతాభిషేకాలు నిర్వహించి విశేషంగా వెండి, బంగారు ఆభరణాలతో అలంకరించి తులసీమాల, మామిడి ఆకులు, పండ్లతో ప్రత్యేకంగా అలంకరించి ఆకు పూజలు, సింధూర అర్చనలు చేశారు. వేలాదిమంది భక్తులు తరలివచ్చి ఆంజనేయస్వామికి పూజలు చేపట్టారు.

పట్టణంలో శోభాయాత్ర

హనుమాన్ జయంతి సందర్భంగా హిందూ సురక్షా సమితి ఆధ్వర్యంలో వేలాది మంది హనుమాన్ భక్తులు, ప్రజలు శోభయాత్ర చేపట్టారు. సూగురు ఆంజనేయస్వామి ఆలయం వద్ద మొదట హనుమాన్ చాలిసా పఠనం చేసి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సీతారామలక్ష్మణ సహిత ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులు వెండిరథంపై కొలువుదీర్చారు. ట్రాక్టర్‌పై హనుమాన్ భారీ విగ్రహాన్ని కొలువుదీర్చి పూజలు చేసి ర్యాలీ ప్రారంభించారు. జై శ్రీరాం..జై భజరంగభళీ అంటూ రథం ముందు వేలాది మంది కాషాయ కండువాలు, కాషాయ పాగాలు ధరించి జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. సూగురు నుంచి బెంగళూరు రోడ్డు, చిన్నమార్కెట్, మెయిన్‌బజార్, గాంధీసర్కిల్, అంబేడ్కర్‌సర్కిల్ మీదుగా రైల్వేరోడ్డు గుండా మోడల్ కాలనీలోని వ్యాసరాయ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం వరకూ శోభాయాత్ర సాగింది. ఆలయం వద్ద ఉత్సవమూర్తులకు పూజలు చేసి హారతులిచ్చారు. అనంతరం వేలాదిమందికి అన్నదానాలు నిర్వహించారు. శోభయాత్ర సందర్భంగా భక్తులకు దాతలు మజ్జిగ, నీటి ప్యాకెట్లు పంపిణీ చేశారు. బైక్ ర్యాలీ, శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయాలు జరగకుండా డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో సీఐలు రాజగోపాల్‌నాయుడు, జనార్దన్, కరీం, ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.



గుడిబండ మండలం కొంకల్లులో ..



హిందూపురం: సత్యసాయినగర్‌లో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



ప్రత్యేక అలంకరణలో పెనుకొండ గేటు ఆంజనేయస్వామి



రొద్దంలో ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం



మడకశిర మండలం నీలకంఠాపురంలో ఉత్సవ మూర్తిని ఊరేగిస్తున్న భక్తులు



అమరాపురం మండలం తమ్మడేపల్లిలో అలంకరణలో హనుమంతుడు



సోమందేపల్లిలో అన్నదానం చేస్తున్న దృశ్యం



పావగడ: సంకాపుర సువర్చలాంజనేయస్వామి బ్రహ్మ రథోత్సవం



పరిగిలో బైక్ ర్యాలీని నిర్వహిస్తున్న దృశ్యం



మడకశిర మండలం చందకచెర్లులో ఆంజనేయస్వామి ఉత్సవాల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, నాయకులు

కార్యకర్తలకు అండగా ఉంటాం

చిలమత్తూరు: వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు అండగా ఉంటామని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక తాడేపల్లిలో క్యాంపు కార్యాలయంలో వైఎస్ జగన్‌ను గురువారం కలిశారు. వైఎస్ జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై దాడి చేశారన్న అభియోగంపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులో అరెస్టు అయిన పార్టీ నేత వాల్మీకి లోకేష్ బెయిల్‌పై విడుదల కాగా ఆయన కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ వద్దకు తీసుకెళ్లారు. జరిగిన విషయాలను వైఎస్ జగన్‌కు వివరించారు. అనంతరం నియోజకవర్గంలో పార్టీ చేపట్టిన కార్యక్రమాలు, జరుగుతున్న పరిస్థితులను అధినేతకు వివరించినట్లు దీపిక తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత వేణురెడ్డి, వాల్మీకి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ జగన్‌తో హిందూపురం సమన్వయకర్త దీపిక, చిత్రంలో వాల్మీకి లోకేష్, కుటుంబ సభ్యులు

దీక్షిత్‌కు సన్మానం



దీక్షిత్‌ను సన్మానిస్తున్న అనంతరాజు

అమరాపురం: మండల కేంద్రానికి చెందిన ఈశ్వరప్ప కుమారుడు దీక్షిత్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీసుకు ఎంపికైన విషయం తెలుసుకున్న మడకశిర నియోజకవర్గం కుంచిటి వక్కలిగ సంఘం అధ్యక్షుడు అనంతరాజు గురువారం సాయంత్రం దీక్షిత్ స్వగృహానికి వెళ్లారు. దీక్షిత్‌ను శాలువా పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. దీక్షిత్ ఆల్ ఇండియా ఫారెస్ట్ సర్వీసుకు ఎంపికవడంతో కుంచిటి వక్కలిగ కులానికి గర్వకారణమన్నారు.

పీఎఫ్ మళ్లించిన వారిపై చర్యలు తీసుకోండి



జేసీకి వినతిపత్రం ఇస్తున్న ఏఐటీయూసీ నాయకులు

హిందూపురం టౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో దాదాపు 250 మంది పీహెచ్ వర్కర్ల ఈఎస్‌ఐ, పీఎఫ్ విత్ డ్రా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌ను ఏఐటీయూసీ నాయకులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో జేసీకి వారు వినతిపత్రం అందించారు. కార్మికులకు ఈఎస్‌ఐ, పీఎఫ్ చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి సొంత ఖాతాలోకి మళ్లించుకున్నాడని, అతడిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

అమరాపురం: మండల పరిధిలో పదోతరగతి. ఇంటర్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించిన ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను డీహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు హనుమంతు అందించనున్నారు. జూన్ 9న మడకశిరలోని డీహెచ్‌పీఎస్ కార్యాలయంలో సిద్ధార్థ గౌతమ బుద్ధ ప్రతిభా పురస్కారాలను అందించనున్నారు. ఈమేరకు స్థానిక ఎమ్మార్సీలో ఎంఈఓ రాఘువయ్యకు .. హనుమంతు ఆహ్వాన పత్రికను అందించారు.

ఎండీయూ ఆపరేటర్ల నిరసన

పెనుకొండ రూరల్: రేషన్ పంపిణీ చేసే ఎండీయూ (మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్) వాహనాల తొలగింపు ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని ఏఐటీయూసీ నాయకులు ఆర్డీఓ ఆనంద్‌కుమార్‌కు గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఎండీయూ వ్యవస్థ రద్దు చేసి ఆపరేటర్ల పొట్ట కొట్టొద్దన్నారు. కార్యక్రమంలో రమేష్, సూర్యనారాయణ, నిరంజన్‌రెడ్డి, అంజనప్ప, అనిల్‌రెడ్డి, శివాజీ, షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి: ఇంటింటికీ రేషన్ పంపిణీ చేస్తున్న ఎండీయూ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ రెడ్డి శేఖర్‌కు ఎండీయూ వాహన ఆపరేటర్లు గురువారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, నరేష్, బాలు, కలీమ్, పవన్ పాల్గొన్నారు.

అగళి: ఎండీయూ ఆపరేటర్లు తొలగించొద్దంటూ గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ఎండీయూ ఆపరేటర్లు నిరసన చేపట్టారు. 2027 వరకూ తమకు గడువు ఉన్నా ప్రభుత్వం అకారణంగా తమను తొలగించడం సరికాదన్నారు. వెంటనే తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



పెనుకొండ: ఆర్డీఓ ఆనంద్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎండీయూ ఆపరేటర్లు

అనంతరం తహసీల్దార్ సుబ్బరావు, సీఎస్‌డీటీ భాగ్యలక్ష్మికి వినతిపత్రం అందించారు.

ఎండీయూ ఆపరేటర్లను కొనసాగించాలి

హిందూపురం టౌన్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని ఎండీయూ ఆపరేటర్లను కొనసాగించాలని ఏఐటీయూసీ నాయకులు, ఎండీయూ సంఘం నాయకులు జేసీ అభిషేక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, మున్సిపల్ యూనియన్ కార్మికులు, ఎండీయూ ఆపరేటర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

టీబీ నియంత్రణకు సహకరించండి

హిందూపురం: టీబీ వ్యాధి నియంత్రణతో పాటు వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం కృషి చేస్తోందని సూపర్‌వైజర్ గౌస్ పీర్ తెలిపారు. గురువారం మండలంలోని సంతేబిదనూర్ పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి టీబీ లక్షణాలు కలిగిన వారిని గుర్తించి మందులు పంపిణీ చేశామన్నారు. రెండు వారాలకు మించి దగ్గుతో పాటు ఎక్కువ కాలం జ్వరంతో బాధపడుతూ ఆకలి లేక బరువు తగ్గడం, గళ్లలో రక్తం పడటం చాతిలో నొప్పి వంటివి లక్షణాలు కల్గి ఉంటారన్నారు. ఇలాంటి లక్షణాలు ఉంటే సమీప ఆస్పత్రిలో సంప్రదించాలన్నారు. టీబీ రోగులకు పౌష్టికాహారం తీసుకోవడానికి ప్రభుత్వం ద్వారా చికిత్స కాలంలో వ్యాధిగ్రస్తుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలో ప్రతి నెలా రూ.వెయ్యి జమ చేస్తుందన్నారు.



సంతేబిదనూర్‌లో సర్వేలో పాల్గొన్న వైద్య సిబ్బంది

ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలి

పావగడ: తాలూకాలోని లింగదహళ్లిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చిన ఎమ్మెల్యే వెంకటేశ్ హామీని మర్చిపోయారని ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సణ్ణ రామిరెడ్డి విమర్శించారు. గురువారం స్థానికులతో కలసి ఆయన నిరసన తెలిపారు. ప్రభుత్వ బడి లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.



ఉష్ణోగ్రత సమాచారం

హిందూపురం	34.0
పెనుకొండ	36.0
మడకశిర	34.0

వైఎస్సార్‌సీపీ నూతన కమిటీ ఎంపిక

గుడిబండ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ మండల నూతన కమిటీని ఆ పార్టీ కేంద్రం ఎంపిక చేసింది. మండల వైస్ ప్రెసిడెంట్లుగా అశ్వత్, హనుమంతరాయప్ప, జనరల్ సెక్రటరీలుగా నాగరాజు గుప్తా, రంగప్ప, అనంతరాజు, పాండురంగప్పలను నియమించారు. అలాగే సెక్రటరీలుగా నాగరాజు, రాజకుమార్, శంకరప్ప, నాగరాజు, పాతలింగప్ప, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా తిమ్మన్న, రామాంజినేయులు, ఈరన్న, తిప్పేస్వామి, రంగనాథ్, శ్రీధర్‌స్వామి, మురళీ, సత్యప్ప, అశోక్, హులిరాజు, నాగేంద్ర, ఈరలేగౌడు, లింగరాజు, జబీవుల్లా, కరేగౌడ, జగదీష్‌లను ఎంపిక చేశారు.

రోడ్లు ఇలా.. పరిశుభ్రత ఎలా?



రోడ్డుపైనే మురుగు నీరు ఇలా..

పావగడ: తాలూకాలోని క్యాతగానచెర్లు గ్రామంలో సరైన మురుగు కాల్వల వ్యవస్థ లేక మురుగు నీళ్లు రోడ్లపై పారుతున్నాయి. దీంతో గ్రామస్తులు అనారోగ్యం పాలవుతున్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద సోలార్ పార్క్ నిర్మాణానికి భూములిచ్చిన పుణ్యానికి సోలార్ గ్రామాలు అభివృద్ధికి నోచుకోక తిరోగమనం పడుతున్నాయని ఆ గ్రామానికి చెందిన రాష్ట్రీయ కిసాన్ రైతు సంఘం అధ్యక్షుడు డా నాగభూషణరెడ్డి, బీజేపీ నాయకుడు శ్రీనివాస్ తదితరులు విమర్శించారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



లేపాక్షి: యోగా చేస్తున్న వివిధ శాఖల అధికారులు

అగళి: ప్రతి మనిషి యోగాను తమ జీవితంలో భాగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని కారిదాసనపల్లి ప్రాథమిక పాఠశాల యోగా శిక్షకుడు శివశంకర్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ సుబ్బారావు, ఎంపీడీఓ యాదవేంద్ర ,ఏపీఓ మంజునాథ, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

హిందూపురం టౌన్: క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని మున్సిపల్ చైర్మన్ డీఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు అన్నారు. గురువారం యోగాంధ్రాలో భాగంగా పట్టణంలోని పాండురంగనగర్‌లో అంతర్జాతీయ యోగా మాసోత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో యోగా కేంద్రం కార్యదర్శి బద్రీనారాయణ, సంయుక్త కార్యదర్శి మహేంద్ర, బాలాజీ, పీడీ లోక్ నాథ్, మునిసిపల్ అధికారులు, యోగ అభ్యాసకులు పాల్గొన్నారు.



అగళి: యోగా సాధన చేస్తున్న దృశ్యం

లేపాక్షి: లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం యోగా శిక్షణా తరగతులను తహసీల్దార్ సౌజన్యలక్ష్మి ప్రారంభించారు. వచ్చే నెల 21వ తేదీన జరిగే యోగా దినోత్సవాన్ని లేపాక్షిలో నిర్వహించడం హర్షణీయమన్నారు.

నేడు యోగా అభ్యాస కార్యక్రమం

రొళ్ల: స్థానిక జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి నిర్వహించనున్న యోగా అభ్యాస కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇన్‌చార్జ్ ఈఓఆర్డీ శ్రీనాథ్ తెలిపారు. రోజూ యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గించుకోవచ్చన్నారు. అలాగే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చన్నారు.